# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 129 గుంటూరు, సోమవారం 19- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-









## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

# కీలక మావోల హతం..

**ఛత్తీస్‌గడ్, జనవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఛత్తీస్?గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో రెండు రోజులుగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్ర స్థాయిలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఆదివారం జరిగిన ఆపరేషన్?లో ఇద్దరు కీలక మావోయిస్టులు మరణించారు. శనివారం నలుగురు మృతి చెందారు.

ఘటన వివరాలిలా..

బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. తాజాగా జరిగిన కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. అంతకుముందు శనివారం నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్?లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. దీంతో రెండు రోజుల్లో మరణించిన మావోయిస్టుల సంఖ్య 6కు చేరింది.ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్..

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు భద్రతా బలగాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి. శనివారం ప్రారంభమైన ఈ భారీ సెర్చ్ ఆపరేషన్ ఆదివారం కూడా

2 లో

# టీఎంసీపై ప్రధాని మోదీ ఫైర్..

## జంగిల్ రాజ్ కు వీడ్కోలు చెప్పాలని ప్రజలకు పిలుపు..

**జనవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్): :**భారత ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్ లోని సింగూర్ లో ఆదివారం పర్యటించారు. పర్యటన సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై, అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. అతి త్వరలో పశ్చిమ బెంగాల్?లో జంగిల్ రాజ్‌కు వీడ్కోలు చెబుతామని అన్నారు. రాష్ట్రంలో మార్పు తప్పనిసరిగా తీసుకురావాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇండియా గేట్ ముందు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత బీజేపీకి మాత్రమే దక్కుతుందని అన్నారు.మొదటి సారిగా ఆజాద్ హింద్ ఫౌజ్‌కు ఎర్రకోట దగ్గర గౌరవం దక్కిందని తెలిపారు. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఓ దీవికి నేతాజీ పేరు కూడా పెట్టామని వెల్లడిం చారు. ఢిల్లీలో బీజేపీ



ప్రభుత్వం అధికారం లోకి వచ్చి న తర్వాత.. బెంగాలీ భాషకు క్లాసికల్ భాషగా గౌరవం దక్కింద ని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం కారణంగానే దుర్గా మాత పూజకు యునెస్కో వరల్డ్ హెరిటేజ్ ట్యాగ్ వచ్చింద న్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రం లో అమలు కాకుండా తృణమూల్ కాంగ్రెస్ అడ్డు కుంటోందని చెప్పారు. అధికార తృణమూ ల్ కాంగ్రెస్ పార్టీ.. తన మీద, బీజేపీ మీద ఉన్న కోపాన్ని బెంగాల్ ప్రజల మీద చూపిస్తోం దని..వారు ఇబ్బందిపడేలా చేస్తోందని మండి పడ్డారు.

మత్స్యకారులకు సరైన విధంగా సాయం అందటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరిం చటం లేదని, అందువల్లే మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వ పథకాల లాభాలు అందవని చెప్పారు. బెంగాల్ ప్రజలు క్రూరమైన టీఎమ్‌సీ ప్రభు త్వానికి ఓ గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి రావాల న్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసా గిస్తూ.. 'బెంగాల్‌లోని ప్రజల భవిష్యత్తు బాగుం డాలా లేదా బెంగాల్ క్షేమంగా ఉండాలా లేదా'.. అని అన్నారు.

# ఉగాది రోజున మరో ఐదు లక్షల గృహప్రవేశాలు



**అమరావతి, జనవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటానికే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. అప్పట్లో 'మదరాసి' అని అవహేళన చేస్తే తెలుగుజాతి ఒకటుందని ప్రపంచానికి గుర్తుచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు నివాళులర్పించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ రాకముందు చదువు లేని వ్యక్తులే రాజకీయాల్లో ఉండేవారని గుర్తు చేశారు. చదువుకున్నవారికే ఎన్టీఆర్ అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని పేర్కొన్నారు. త్వరలో మరో 700 అన్న క్యాంటీన్లు ప్రారంభి స్తామన్నారు. ఈ ఉగాదికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. సమర్థవంతం గా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం.. ఈ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మన పూర్వీకుల భూమికి గత పాలకుల ఫొటోలు పెట్టుకున్నారని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఎక్కడికి వెళ్లినా.. 80 శాతం ఫిర్యాదులు భూములపైనే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేశారు. కొంత మంది క్రెడిట్ చోరీ అని మాట్లాడుతున్నారని.. రూ.700 కోట్లు ఖర్చుపెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేసుకున్నారంటూ వైసీపీ అధినేత జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించి.. నిజమైన సంక్రాంతి ఇచ్చామన్నారు. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని వివరించారు.

ఎన్టీఆర్ వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకు హక్కు ఉందని స్పష్టం చేశారని సీఎం గుర్తుచేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందని ఎన్టీఆర్ చెప్పారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ.. కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదన్న ఆయన.. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకు న్నామని అన్నారు. గొంతు మీద కత్తి పెట్టి టీడీపీని వీడమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఈ పార్టీలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.



# రైతుల భూములపై వైసీపీ కుట్ర..

**నెల్లూరు, జనవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో స్థానిక నేతలు, ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా రైతుల భూములని దోచుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. ఆదివారం నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు

2 లో



## విజయసాయి సంచలన వ్యాఖ్యలు..


**విశాఖపట్నం, జనవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సోషల్ మీడియా (ఫేస్‌బుక్) వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. అమ్ముడుపోయి కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి.. అంటూ హితవు పలికారు. భవిష్యత్తులో ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించాలని పేర్కొన్నారు.

వారంతా అమ్ముడుపోవడమే..

వెనిజువెలాలో ఎంతో భారీగా ప్రజాదరణతో ఎన్నికైన తర్వాత.. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, ఇంటెలిజెన్స్ అధిపతులు ఇంత మంది చుట్టూ ఉన్నా.. ఆ దేశ అధ్యక్షుడిని, అతడి భార్యని ప్రెసిడెన్షియల్

2 లో

## మహానాయకుడికి సీఎం చంద్రబాబు, లోకేశ్ ఘన నివాళి..





**హైదరాబాద్, జనవరి 18 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన కథానాయకుడు, మహానాయకుడు నందమూరి తారక రామారావు. ఆయన వర్ధంతి నేడు. ఈ సందర్భంగా ఆయనకు తెలుగు ప్రజలు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. అందుకోసం హైదరాబాద్?లోని ఎన్టీఆర్ ఘాట్?కు ఆయన అభిమానులు, టీడీపీ కేడర్ భారీగా పోటెత్తారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఈ సందర్భంగా వీరు తమ ఎక్స్ ఖాతాల వేదికగా నివాళులు అర్పించారు.కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, 'అన్న' నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని అభివర్ణించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని తెలిపారు. ఆయన వేసిన బాట అనుసరణీయని వివరించారు. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు.

తెలుగువారి హృదయాల్లో సజీవంగా ఉన్న తాతయ్య: మంత్రి నారా లోకేశ్

తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మహా నాయకుడు ఎన్టీఆర్ గారి వర్ధంతి సందర్భంగా ఆయకు ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా

2 లో



## అభివృద్ధిని అడ్డుకుంటే తరిమి కొడతాం..

**కృష్ణాజిల్లా, మచిలీపట్నం, జనవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో అభివృద్ధిని అడ్డుకుందామని చూస్తున్న జగన్?ను తరిమికొడదామని పిలుపునిచ్చారు. ఇష్టారీతిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్రానికి పట్టిన చీడ పురుగుని తరిమికొడదామన్నారు. ఆదివారం మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్?లోని ఎన్టీఆర్ విగ్రహంతో పాటు నగరంలోని పలు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండ్ సెంటర్?లో పేదలకు అన్నదానా

2 లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

# కీలక మావోల హతం..

కొనసాగుతోంది. అడవుల్లో ఇంకా కొందరు మావోయిస్టులు దాక్కొని ఉండొచ్చనే అనుమానంతో బలగాలు అణువణువూ గాలిస్తున్నాయి. ఘటనా స్థలం నుంచి భద్రతా బలగాలు భారీ ఎత్తున సామాగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. దీంతో పాటు పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్, మావోయిస్టులకు సంబంధించిన వస్తువులు ఉన్నాయి. ఈ ఘటన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించినట్లు సమాచారం. నక్సల్స్ ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో.. సరిహద్దు గ్రామాల్లో పోలీసులు గోప్యంగా తనిఖీలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా...

ఛత్తీస్?గఢ్ ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. కొంతకాలంగా బస్తర్ రీజియన్?లో వరుస ఎన్?కౌంటర్లు జరగడం మావోయిస్టు కేడర్?కు పెద్ద దెబ్బ అని చెప్పొచ్చు. అటవీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పోలీస్ క్యాంపుల ఏర్పాటు వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితమవుతున్నాయి.

## మహానాయకుడికి సీఎం చంద్రబాబు, లోకేశ్ ఘన నివాళి..

లోకేశ్ ఘన నివాళులర్పించారు. తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫొటోలను ఇళ్లలో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్ గారికి మాత్రమే దక్కిన అరుదైన వరమన్నారు. 'భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా, తెలుగువారి హృదయాల్లో సజీవంగా ఉన్న తాతయ్యా.. మీ జన్మ ధన్యమయ్యా' అని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. హైదరాబాద్?లోని ఎన్టీఆర్ ఘాట్?కు చేరుకుని.. ఎన్టీఆర్ కు లోకేశ్ నివాళులర్పించారు.

## పెద్దవడుగూరు,లో ఘనంగా నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 18 రిపోర్టర్ సి. రాము :**అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోనీ టిడిపి పార్టీ కార్యాలయంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ముందుకు సాగిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని వన్నె తగ్గని కీర్తి జనం మరువని ఖ్యాతి తారక రామారావు దని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచపు నాలుగు దిశలా చాటిచెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆవులంపల్లి కేశవరెడ్డి,గంగరాజు,హరినాథ్ రెడ్డి,అరికటిక చైర్మన్ హరికృష్ణ రావు, పట్టణ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ,భాష టీడీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నటుడు బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైసీపీ హయాంలో చంద్రబాబు అరెస్టైన సందర్భంలో శ్రీనివాసుడికి మొక్కుకున్నానని, తాజాగా ఈ మొక్కు చెల్లించుకోవడానికి సంకల్ప యాత్ర చేపడుతున్నానని వివరించారు. 'నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర' చేస్తానని తిరుమల వెంకటేశ్వర స్వామికి మొక్కుకున్నానని ఆయన గుర్తుచేసుకున్నారు. రేపు ఉదయం 9 గంటలకు షాద్ నగర్ లోని తన నివాసం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.'దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబుపై అభాండాలు తొలగిపోవాలని జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. తిరుమలకు పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నా. చంద్రబాబు మళ్లీ పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు.

## రైతుల భూములపై వైసీపీ కుట్ర..

మండలం పొంగూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రైతులకి ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడారు. రైతుల భూములు కాపాడాం.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేసి రైతుల భూములని కాపాడిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వైసీపీ హయాంలో సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మలు వేసి.. రూ.675 కోట్లు దోచేశారని ఆరోపణలు చేశారు. ట్రూ అఫ్ చార్జీల పేరుతో రైతులు, ప్రజల వద్ద నుంచి రూ.32 వేల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేసి.. మెట్ట ప్రాంత రైతులకి నీరు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే తరిమి కొడతాం..

న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఎన్టీఆర్?ని మరువలేమని చెప్పుకొచ్చారు. సంక్రాంతి వేడుకలు తెలుగు వారి ఐక్యతను చాటాయని తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి తెలుగు వారు కదలి వచ్చి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

## విజయసాయి సంచలన వ్యాఖ్యలు..

ప్యాలెస్ నుంచి అమెరికా ఎలాంటి ప్రతిఘటనా లేకుండా ఎత్తుకుపోయిందని విజయసాయి రెడ్డి అన్నారు. దీనికి కారణం ఏంటి? వారంతా అమ్ముడుపోవటమే కదా'! అంటూ ట్వీట్ చేశారు.

గతంలో జగన్?పై కామెంట్స్..

అయితే, గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ కోటరీ ఉందని.. విజయ సాయి రెడ్డి బహిరంగంగానే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఇప్పుడు జగన్?ను ఉద్దేశించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

## దివంగత ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో చంద్రబాబుతో ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఇతర మంత్రులు మరియు ఎమ్మెల్యేలతో ఆదివారం కలిసి పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** ఎన్టీఆర్ ఆశయ సాధనకు కలిసికట్టుగా ప్రతిఒక్కరు కృషి చేయాలని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విష్ణుమూర్తి కోరారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా దొడ్లేరులో గ్రామ తెదేపా నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మాజీ డీసీ చైర్మన్ దాచేపల్లి సైదా,కామేపల్లి చెత్తు బుడే,ఉప్పు పరంజ్యోతి,బత్తుల హనుమంతరావు, ఎస్సి నాయకులు తాళ్లూరి చిన్న శాంతయ్య,తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని దివంగత ఎన్టీఆర్ కి నివాళులర్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం గ్రామంలో తెలుగువారి ఖ్యాతిని విశ్వమంతా చాటిచెప్పిన విశ్వవిఖ్యాత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, నందమూరి తారక రామారావు వర్ధంతి సంధర్భంగా వారిని స్మరించుకుంటూ వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



**హనుమంతునిపాడు: క్రైమ్ కౌంటర్ ప్రతినిధి** టిడిపిపార్టీ కార్యాలయం నందు ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య మరియు 23 గ్రామ పంచాయతీల అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మరణం లేని మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టడం కోసం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని వారు చెప్పారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి దివంగత ఎన్టీఆర్ కి నివాళులు అర్పించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
తెలుగు జాతి చరిత్రలో చిరస్మరణీయుడు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన మహా నాయకుడు ఎన్టీ రామారావు గారన్న ఎమ్మెల్యే. 2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్టీఆర్ గారన్న ఎమ్మెల్యే. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్న ఎమ్మెల్యే. ఎన్టీ రామారావు చూపిన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ,మంత్రి లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ పని చేస్తుందన్న ఎమ్మెల్యే. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్యే తోడల్లుడు భాష్యం శంకర్, క్రోసూరు మండల సీనియర్ నాయకులు కొండవీటి శీను, తదితరులు పాల్గొన్నారు

## జలాల పురంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైంక్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం జలాల పురం గ్రామంలో మహా టీవీ న్యూస్ రాజేష్ ఏర్పాటుచేసిన నూకాలమ్మ తల్లి మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జానీ , గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర , జలాలపురం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సరిపుడి గోపి, కూటమి కార్యకర్తలు భారీ ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన పెద్దకూరపాడు మండల నాయకులు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వర్ధంతి కార్యక్రమం పెదకూరపాడు మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జిలు యూనిటీ ఇన్చార్జులు కన్వీనర్లు అభిమానులు కార్యకర్తల పాల్గొన్నారు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర అల్పాహారం ఏర్పాటు చేశారు అనంతరం స్వర్ణాంధ్ర రథసారథి మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరి కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న తారకరామారావు వర్ధంతి కార్యక్రమానికి బస్సుల్లో కారులో ద్విచక్ర వాహనాల్లో తరలి వెళ్ళినారు

## పొన్నూరులో దూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో ఎమ్మెల్యే తెనాలి





ప్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : పొన్నూరు నియోజకవర్గం పొన్నూరు మండలం, నండూరు గ్రామంలో విశ్వ విఖ్యాత నట సౌర్వభామ నందమూరి తారకరామారావు మరియు మాజీ సంగం డైరీ అధ్యక్షులు టీడీపీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ల వీరయ్య చౌదరిల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పొన్నూరు శాసనసభ్యులు టీడీపీ సీనియర్ నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తో కలిసి పాల్గొన్న తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

## నందిగాం ఆశీర్వాదం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : తెలుగువారి ఆరాధ్యదైవం, విశ్వవిఖ్యాత నట సార్వభౌములు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో తెలుగుజాతి చరిత్రలో తనకంటూ ప్రత్యేకంగా కొన్ని పుటలు లిఖించుకున్న మహోన్నత వ్యక్తి, విశిష్ట నాయకులు,తెలుగువారి కీర్తిని దశదిశలా చాటిన నటరత్న నందమూరి తారకరామారావు సేవలు చిరకాలం తెలుగువారి గుండెల్లో పదిలంగా ఉంటాయి. సినీ, రాజకీయ రంగాల్లో వారు సృష్టించిన చరిత్రలు లెక్కించలేనివి వర్ణించలేనివి. తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన మహానేత ఆయన. ముఖ్యమంత్రిగా వారు తీసుకున్న నిర్ణయాలు ఎన్నో సంచలనాలను సృష్టించాయి.మన తెలుగుజాతికి స్వర్గీయ నందమూరి తారకరామారావు చేసిన సేవలను మరొకసారి స్మరించుకుంటూ వారికి ఘననివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం గ్రామ కమిటీ అధ్యక్షులు సోమ వెంకటరావు చంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గొల్లమూడి పూర్ణచంద్రరావు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు గొల్లమూడి పాపారావు బోడపూడి బాబి గుంటుపల్లి బాబు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు నడికుదురు జగన్నాథం దారా డేవిడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతల వారీగా చేపట్టాలని ఆదేశం




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18, రాష్ట్రంలోని కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సీఎం చంద్ర?బాబు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది (2026) లోపే వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. దావోస్ పర్యటనకు వెళ్లే ముందు అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన కీలక ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.గతంలో హంద్రీ-నీవా కాలువ వెడల్పు, పోలవరం పనులను వేగవంతం చేసిన తరహాలోనే ఈ ఏడాది వెలిగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం స్పష్టం చేశారు. త్వరలోనే తాను వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పూర్వోదయ పథకం, పీపీపీ పద్ధతిలో చేపట్టాల్సిన ప్రాజెక్టులు, జల్ జీవన్ మిషన్ వంటి అంశాలపై చర్చించారు.పూర్వోదయ పథకం ద్వారా ప్రకాశం, రాయలసీమల్లోని 9 జిల్లాలను అభివృద్ధి చేయవచ్చుని, ముఖ్యంగా ఉద్యాన రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని సీఎం అన్నారు. ఈ ఏడాది 2 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు పండేలా చూడాలని సూచించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో కేంద్రంతో, పొరుగు రాష్ట్రంతో చర్చలు జరపాలని తెలిపారు. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని వాడుకోవాలన్నదే ఉద్దేశమని, తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు.పీపీపీ పద్ధతిలో చేపట్టేందుకు గుర్తించిన 290 ప్రాజెక్టులపై సమగ్ర జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. తాను దావోస్ పర్యటన నుంచి తిరిగి వచ్చేసరికి అన్ని ప్రాజెక్టులపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలలో చంద్రబాబుతో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని అన్నగారికి నివాళులర్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు .ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## సౌమిత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ, పెదకూరపాడు మండలంలోని చిన్నమెక్కెన, లింగంగుంట్ల,ముస్సాపురం గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మేదరమెట్ల సౌమిత్ చౌదరి.

## ఆర్టీఐ కమిషన్ కు నూతన నియామకాలు ఐదుగురు కమిషనర్ల ఎంపిక ఉత్తర్వులు జారీ

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 18,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్?కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్?గా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్, ఒంటేరు రవిబాబు , పరవాడ సింహాచలం నాయుడు ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్?లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## మరణం లేని మహా నేత ఎన్టీఆర్: ఎమ్మెల్యే ఏలూరి

- ఎన్టీఆర్ అంటే ప్రజల్లో చెక్కుచెదరని అభిమానం
- సమాజంలో విప్లవత్మక మార్పులకు ఎన్టీఆర్ నాంది
- ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు లోకేష్ పాలన
- గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ అభివృద్ధివైపు అడుగులు
- భవిష్యత్ తరాలకు టిడిపిని వారసత్వంగా అందించాలి
- కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టిడిపి
- ఉమ్మివేస్తే కొట్టుకుపోయే పార్టీ వైసిపి
- పోతినవారిపాలెం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి
- సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం తోనే సాధ్యం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పర్చూరు:క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** తెలుగు జాతి కోసం పుట్టి, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన అభివృద్ధి, సంక్షేమ బాటలు నేటికీ కొనసాగుతున్నాయని, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కొనసాగించాల్సిన పరిస్థితి రావడం ఆయన పాలనా దృష్టికి నిదర్శనమని అన్నారు.

ఆదివారం కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్త ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం నూతన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, పోతినవారిపాలెం గ్రామంలో నూతన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఘనంగా స్వాగతించిన గ్రామస్తులకు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. 40 ఏళ్లుగా చెక్కుచెదరకుండా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. దేశంలో కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ టీడీపీయేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఒంగోలులో మహానాడు సభను ఐదు లక్షల మందితో నిర్వహించి ఘనవిజయం సాధించిన ఘట్టాన్ని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఉమ్మివేస్తే కొట్టుకుపోయే పార్టీగా వైసీపీని విమర్శిస్తూ, 11 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కోసం పర్చూరు నియోజకవర్గానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచిన పోతినవారిపాలెం గ్రామానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం గ్రామం మొత్తం సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ పెద్దలు, యువకులను పేరుపేరునా అభినందించారు.

నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ మన కుటుంబాల్లో భాగమైందని, ఎన్టీఆర్?పై ప్రజల్లో ఉన్న చెక్కుచెదరని అభిమానమే ఆయన చేసిన సేవలకు నిదర్శనమన్నారు. పేదవాడికి గూడు, రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు వంటి విప్లవాత్మక సంస్కరణలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. 2019--24 మధ్య జరిగిన అరాచక పాలనకు భిన్నంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యుత్ శాఖను సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రక్షాళన చేస్తూ, ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మన కుటుంబాలకు చెందిన ఆస్తిలాంటిదని, భవిష్యత్ తరాలకు కూడా ఈ పార్టీని వారసత్వంగా అందించాల్సిన బాధ్యత మనందరిదని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఉత్సాహంగా జరుగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్--2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండింట్లో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్టీఆర్ కోహినూర్ వజ్రంలాంటి మహానాయకుడని పేర్కొంటూ, 2029లోనూ తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులు

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పర్చూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్?కు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. క్యాంపు కార్యాలయంలోని వ్యాయామశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, అనంతరం మార్టూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్?ను పరిశీలించారు. మార్టూరు టౌన్, ఇంకొల్లు పట్టణాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో పార్టీ కార్యకర్తల సమక్షంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం దగ్గుబాడు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్?తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**3 సంవత్సరాలుగా నిరంతర సేవ**

**ప్రతి అమావాస్యకు 3 వేల మందికి అన్నప్రసాదం...**

**ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు వెల్లడి**



**గుంటూరు జిల్లా ఇంచార్జ్ కూర జాన్ బాబు జనవరి 18 క్రైమ్ కౌంటర్ న్యూస్** మంగళగిరి శివాలయం సమీపంలోని శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మెట్ల మార్గం వద్ద ఆదివారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమము భక్తులతో కిటకిటలాడింది. భక్తి, సేవాభావానికి నిలువెత్తు నిదర్శనంగా శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల సేవే పరమార్థం గా కొనసాగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు స్వయంగా అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పరమశివుని ఆశీస్సులతో, భక్తులు--దాతల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతుండటం ఎంతో సంతృప్తినిస్తోందని ఆయన తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య రోజున నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని, ప్రతి సారి సుమారు 3 వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమం వెనుక సుమారు 40 మంది దాతల ఉదార సహకారం ఉందని, వారి సహాయంతోనే ఇంత పెద్ద స్థాయిలో అన్నదానం సాధ్యమవుతోందని తెలిపారు.

భక్తుల సేవే మా పరమార్థం. ఆకలితో వచ్చిన భక్తులు అన్నప్రసాదం స్వీకరించి సంతృప్తిగా వెళ్లడం మాకు దక్కే గొప్ప ఆనందం అని ఆయన భావోద్వేగంగా అన్నారు.ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలు పందేటి సాంబశివరావును ఘనంగా అభినందిస్తూ, ఆయన సేవాభావాన్ని కొనియాడారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, మరెందరో సేవా దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో కర్నాటి శివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, పుప్పాల కోటేశ్వరరావు, దుంపల సోములు, పేరుమళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివ, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, ఉద్దంటి మురహరి, ప్రసాదరావు, కోదాడ శ్రీనివాసరావు, ఆలూరి ఉమామహేశ్వరరావు, కగ్గా శీను, గండికోట అచ్చయ్య, పందేటి శ్రీనివాసరావు, కటారి విష్ణుమూర్తి, చీదేళ్ల వాసు, భోజన పల్లి తాండవ, రెడ్డి వీరరాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్ర బోయిన శ్రీనివాసరావు, చిరుమామిళ్ల రంగారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, శ్రీహరి రావు, తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.